## పత్రికా ప్రకటన

### నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ పరీక్ష

తేదీ 03-11-2019 న జరుగనున్న నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ పరీక్ష కొరకు ఆన్ లైన్ దరఖాస్తులను ప్రభుత్వ పరీక్షల సంచాలకుల కార్యాలయపు వెబ్ సైటు 'http//bse.telangana.gov.in' ద్వారా ఆహ్వానించబడుచున్నవి. ఈ పరీక్ష వ్రాయుటకు రాష్ట్రంలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్, మునిసిపల్, ఎయిడెడ్ మరియు వసతి సౌకర్యములేని ఆదర్శ పాఠశాలలలో 7వ తరగతి 55% (SC,ST, వారికి 50%) మార్కులతో ఉత్తీర్ణత పొంది 2019-20 విద్యా సంవత్సరములో 8 వ తరగతి చదువుచు తల్లిదండ్రుల వార్షిక ఆదాయము 1,50,000 లోపుగల విద్యార్థులు అర్హులు. తగిన వివరములను ప్రభుత్వ పరీక్షల సంచాలకుల కార్యాలయపు వెబ్ సైటు నందు పొందగలరు. పరీక్ష రుసుము జెనరల్, బిసి విద్యార్థులకు **రూ.100/-** మరియు యస్సి,యస్టి,పిహెచ్ సి విద్యార్థులకు రూ.50/- లు. పరీక్ష రుసుము ఆన్ లైన్ దరఖాస్తు లింకుకు అనుసంధానముగా ఉన్న **SBI Collect** లింకు ద్వారా చెల్లించవలసియున్నది. పూర్తి వివరముల కొరకు సంబంధిత జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో గాని, ప్రభుత్వ పరీక్షల సంచాలకుల కార్యాలయం హైదరాబాదులో 9908299131, 9247834799 నంబరులకు గాని సంప్రదించగలరు.

| | |
|---|---|
| దరఖాస్తులు ఆన్ లైన్‌లో రిజిస్టర్ చేసికొనుటకు మరియు పరీక్ష రుసుము ఆన్ లైన్‌లో చెల్లించుటకు చివరి తేదీ (ప్రతి విద్యార్థి ఆదాయ ధృవపత్రమును, యస్సి,యస్టి, బిసి, వారు తెలంగాణా ప్రభుత్వము చే జారీ చేయబడిన కుల ధృవీకరణ పత్రమును, పిహెచ్ సి వారు వైద్య ధృవీకరణ పత్రమును, దరఖాస్తు తో పాటు ఆన్ లైన్‌లో జతచేయ వలెను) | 29-08-2019 |
| ప్రధానోపాధ్యాయులు ముద్రిత దరఖాస్తులను, రెండు సెట్స్ ముద్రిత నామినల్ రోల్స్ లను జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం లో సమర్పించుటకు చివరి తేదీ (ముద్రిత దరఖాస్తులను ముద్రిత, నామినల్ రోల్స్ లను, సంబంధిత ప్రధానోపాధ్యాయులు తప్పక ధృవీకరించవలెను) (ప్రతి విద్యార్థి 7వ తరగతి ఉత్తీర్ణత పొందిన మార్కుల జాబితను, తెలంగాణా ప్రభుత్వము చే జారీ చేయబడిన ఆదాయ ధృవపత్రమును, యస్సి,యస్టి, బిసి వారు కుల ధృవీకరణ పత్రమును, పిహెచ్ సి వారు వైద్య ధృవీకరణ పత్రమును, నకలులను ముద్రిత దరఖాస్తుకు జతచేయ వలెను) | 30-08-2019 |
| జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయ పు సిబ్బంది, ఒక సెట్ నామినల్ రోల్స్ లను మరియు పరీక్ష రుసుము రసీదు లను ప్రభుత్వ పరీక్షల సంచాలకుల కార్యాలయము హైదరాబాదు లో సమర్పించుటకు చివరి తేదీ | 31-08-2019 |

సం/- బి.సుధాకర్

**సంచాలకులు**

//ధృవీకరించటమైనది//

3/8

ఉపకమీషనర్